క్లుప్తంగా

ప్రకృతి వైపరీత్యాలపై ప్రజలకు అవగాహన సదస్సు

సఖినేటిపల్లి: మండలంలోని పల్లిపాలెం సైక్లోన్ షెల్టర్ వద్ద మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలపై రెవెన్యూ, ఎన్‌డీఆర్‌ఎఫ్ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ వై.రామకుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు కమ్యూనిటీ అవేర్‌నెస్, ఫెమిలియరైజేషన్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. అలాగే విపత్తుల సమయాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించే సేవలను, రక్షణ చర్యలను ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ భాస్కర్, మెరైన్ ఎస్సై సోమశేఖర్ రెడ్డి, సర్పంచ్‌లు కొండా జాన్‌బాబు, ఒడుగు శ్రీను, ఎంపీటీసీ పోతాబత్తుల భాస్కరరావు, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రావులమ్మ తీర్థం

అయినవిల్లి: గ్రామ దేవతగా పూజలందుకుంటున్న రావులమ్మకి మంగళవారం తీర్థం జరిపారు. సోమవారం జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని కానుకలు, మొక్కులు చెల్లించారు.

ఘనంగా మురుగులమ్మ తీర్థం

అంబాజీపేట: ఇరుసుమండలో వేంచేసిన మురుగులమ్మ అమ్మవారి తీర్థాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామ ఆడపడుచులు చలివిడి పానకాలు, ముడుపులు, మొక్కులు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రాత్రి అమ్మవారి జాతర కనులపండువగా జరిగింది. జాతరలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

వైఎస్సార్ కంటి వెలుగుతో ఎంతో మేలు

పి.గన్నవరం: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంతో వృద్ధులకు ఎంతో మేలు జరుగుతుందని రాజులపాలెం సర్పంచ్ కొంబత్తుల ఏసుబాబు అన్నారు. రాజులపాలెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం వైఎస్సార్ అవ్వా, తాత కంటి వెలుగు కార్యక్రమం జరిగింది. కంటి వైద్య నిపుణులు ప్రభాకర్ 50 మందికి కంటి పరీక్షలు చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి పరీక్షలు

పి.గన్నవరం: మండలంలోని ముంగండలో మంత్రవాది ఇందిరాకుమారి స్మారక గ్రామీణ వైద్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వేమగిరికి చెందిన పరమహంస యోగానంద కంటి ఆస్పత్రి వైద్యులు కంటి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు ఉచితంగా అందజేశారు. వారిలో 23 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసేందుకు నిర్ధారించారు. హోమియో వైద్యులు ఖండవిల్లి నాగేశ్వరరావు, పరమహంస యోగానంద కంటి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నిండుశోకంతో హజరత్ అలీ షహదత్

మామిడికుదురు: ముస్లింల ఆరాధ్య దైవం హజరత్ అలీ షహదత్‌ను నిండుశోకంతో నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. స్థానిక షియా మసీదు, నగరం పంజీషా, మొగలికుదురులోని మసీదులో మత ప్రబోధకుడు షబ్బర్ అలీజైదీ, కల్బే హుస్సేన్ జైదీ, మహ్మద్ ఇబ్రహీమ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల్లో ఉన్న హజరత్ అలీపై ముష్కరులు చేసిన దాడిని వివరించారు. ఈ ఘటనలను స్మరించుకుంటూ శోకంతో నివాళులర్పించారు. ముస్లింలు పవిత్ర ఖురాన్ ప్రతులను శిరస్సుపై ఉంచుకుని ప్రార్థనలు చేశారు.

ప్రమాదకరంగా ఓఎన్జీసీ పైప్‌లైన్లు

మలికిపురం: మండలంలోని శంకరగుప్తంలో అడవిపాలెం జీసీఎస్ నుంచి వెళ్లిన గ్యాస్ పైప్ లైన్లు ప్రమాదకరంగా ఉన్నాయి. గండిపడిన చోట అవి బయట పడడంతో స్థానికులు ఆ పైపులపైనే వంతెన నడిచి వెళ్తున్నారని సర్పంచ్ రాపాక ఆనంద కుమార్ స్థానిక జీసీఎస్ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందించారు. దీనిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేదునూరులో సినీ సందడి

అయినవిల్లి: రావి ఆర్ట్స్ ఆధ్వర్యంలో మండలంలోని నేదునూరులో సినీ సందడి చేశారు. ప్రొడ్యూసర్ రావి బాల, డైరెక్టర్ వెంకటేష్, ఫొటోగ్రాఫర్ వాసు, హీరోగా సుబ్బు, హీరోయిన్‌గా శ్రీవల్లి నటిస్తున్నారు. పల్లెటూరి ప్రేమ కథను చిత్రికరిస్తున్నట్లు డైరెక్టర్ వెంకటేష్ తెలిపారు.

కోతుల దాడిలో నలుగురికి గాయాలు

మలికిపురం: మండలంలోని శంకరగుప్తంలో కోతుల దాడి వల్ల నలుగురు మహిళలు గాయపడ్డారని గ్రామ సర్పంచ్ రాపాక ఆనంద కుమార్ మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేశారు. గ్రామంలో సుమారు 25 కోతులు సంచరిస్తున్నాయన్నారు. ఇళ్లలోకి సైతం వెళ్లి దాడులు చేస్తున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని కోతులను అరణ్య ప్రాంతాలకు తరలించాలని కోరారు.

సామాజిక ఉద్యమాలకు ఆద్యుడు పూలే

- ఘనంగా జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, నాయకులు



ముమ్మిడివరప్పాడులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు, అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా ముమ్మిడివరప్పాడులో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మీవెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచులు వర్రే రేణుక, దొమ్మేటి అర్జునరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పూలే ఆశయాలు ఆచరణీయం

మలికిపురం: మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మలికిపురం పూలే–అంబేడ్కర్ భవనం వద్ద పూలే విగ్రహానికి ఎమ్మెల్యే రాపాక పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గాదిరాజు సుబ్బరాజు, సర్పంచ్ గెద్దం రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ కొప్పిశెట్టి మంగతాయారు, సొసైటీ చైర్మన్‌లు జాన శంకరరావు, చెల్లుబోయిన బుచ్చియ్య, చింతా రాజబాబు తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు కూడా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మామిడికుదురులో..

మామిడికుదురు: పూలే జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. అప్పనపల్లి, పాశర్లపూడి, మామిడికుదురు గ్రామాల్లోని పూలే విగ్రహాలకు పలువురు నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గెద్దం మంగాలక్ష్మి, తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ బొంతు నీలిమ, పార్టీ నేతలు పిచ్చుక చిన్న, తులా గోపాలకృష్ణ, ఉద్యోగ సంఘాల నేతలు గుబ్బల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అప్పనపల్లిలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, జెడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, జనసేన నేతలు అడబాల తాతకాపు, జాలెం శ్రీనివాసరావు, పోతు కాశీ పాల్గొన్నారు.

కొత్తపేటలో..

కొత్తపేట: మహాత్మ జ్యోతిరావుపూలే సామాజిక విప్లవోద్యమ పితామహుడని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. పూలే జయంతి పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆర్‌ఎస్ బీసీ కన్వెన్షన్ హాలులో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యాన పూలే విగ్రహానికి రెడ్డి సుబ్రహ్మణ్యం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి చంటి, మట్టపర్తి సూర్యచంద్రరావు, ఖండ్రిగ, మోడేకుర్రు వైఎస్సార్ సీపీ నాయకులు దూనబోయిన శ్రీనివాసరావు, పితాని రాంబాబు, పీఏసీఎస్ పర్సన్ దంగేటి సుబ్రహ్మణ్యం, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.అరుణ్‌కుమార్, అధ్యాపకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఎంపీపీ మార్గన గంగాధరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, మండల ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: జ్యోతిరావు పూలే ఆశయసాధనలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కొర్లపాటి కోటబాబు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ తదితరులు పాల్గొన్నారు. మాచవరం, వక్కలంక పంచాయతీల వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, వాసంశెట్టి రేవతి, టీడీపీ, జనసేన నాయకులు పూలే జయంతి నిర్వహించారు. ముక్కామలలో గుబ్బల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

రాజోలులో..

రాజోలు: అణగారిన వర్గాలకు పూలే మార్గదర్శకంగా నిలిచారని పలువురు పేర్కొన్నారు. మంగళవారం రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్, జెడ్పీటీసీ మట్టా శైలజలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. తాటిపాక సెంటరులో రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు దొమ్మేటి ఉమామహేశ్వరరావు, అనచూరి పురుషోత్తం, గుబ్బల మనోహర్, బొంతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో..

ఆలమూరు: పూలే జయంతిని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, తహసీల్దార్ ఐపి.శెట్టి ఆధ్వర్యాన నిర్వహించారు. ఆలమూరులోని ఎంపీపీ తహసీల్దార్ కార్యాలయాల్లో పూలే జయంతిని నిర్వహించారు. చెముడులంక, ఆలమూరు పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, నేలపూడి లావణ్య, కార్యదర్శులు ఎస్.సంజీవరెడ్డి, యు.రేణుక తదితరులు పూలే జయంతి నిర్వహించారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ డి.మురళీ సత్యనారాయణ ఆధ్వర్యాన ఉపాధ్యాయ బృంద సభ్యులు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

తొత్తరమూడిలో..

అయినవిల్లి: తొత్తరమూడి గ్రామ పంచాయతీలో మంగళవారం సర్పంచ్ వార జయసావిత్రి ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. సర్పంచ్ జయసావిత్రి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

పి.గన్నవరం: మహాత్మా జ్యోతిరావు పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పూలే జయంతి సందర్భంగా స్థానిక అక్విడెక్టు పార్కులో ఆయన విగ్రహానికి చిట్టిబాబు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారునాయుడు, నక్కా వెంకటేశ్వరరావు, దొమ్మేటి వెంకట శివరామన్, దొమ్మేటి దుర్గారావు, కడలి వెంకటరమణ, నాగాబత్తుల యువరాజు, కుడుపూడి రాము, రవిచంద్ర, సాయిబాబు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మలికిపురంలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



అంబాజీపేట పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ వరలక్ష్మి



రాజోలులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



పి.గన్నవరంలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

- ముమ్మిడివరప్పాడు, నేదునూరులో గడప గడపకూ..
- పాల్గొన్న ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు

రావులపాలెం: నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పాలనతో ప్రజలు ముందుకు వెళుతున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, అవినీతి రహిత పాలన అందిస్తూ అర్హులైన అందరికీ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరికీ పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముమ్మిడివరప్పాడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా బీసీ సామాజిక వర్గానికి చెందిన 308 మంది లబ్ధిదారులకు, కోటి 29 లక్షల 20 వేల 351 రూపాయలు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 850 మంది లబ్ధిదారులకు, 3 కోట్ల 5 లక్షల 42 వేల 678 రూపాయలు, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు, 3 లక్షల 79 వేల 425 రూపాయలు, కాపు సామాజిక వర్గానికి చెందిన 1136 మంది లబ్ధిదారులకు, 3 కోట్ల 49 లక్షల 41 వేల 420 రూపాయలు, ఇతర సామాజిక వర్గాలకు చెందిన 86 మంది లబ్ధిదారులకు 36 లక్షల 19 వేల 572 రూపాయలు వెరసి మొత్తం ముమ్మిడివరప్పాడులో లబ్ధిదారులకు 8 కోట్ల 40 లక్షల 3 వేల 446 రూపాయలు ఆర్థికంగా భరోసా అందించారన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని ముమ్మిడివరప్పాడు నుంచి గంటి రోడ్డు వరకు రహదారిని నిర్మిస్తున్నామన్నారు. గ్రామంలో నూతన రైతు భరోసా కేంద్రం, సచివాలయ భవనం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటింటికీ ప్రభుత్వ వైద్యం మీ గుమ్మంలోకే తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి అందించిన సంక్షేమాన్ని, గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మీవెంకట నాగదేవి, సర్పంచులు వర్రే రేణుక, దొమ్మేటి అర్జునరావు, సబ్బితి మోహనరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, అడపా నాగేశ్వరరావు, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరప్పాడులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



నేదునూరులో గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మండలంలోని ముమ్మిడివరప్పాడులో మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. ముమ్మిడివరప్పాడులో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. అలాగే గ్రామంలో సుమారు రూ.మూడు కోట్లతో నిర్మించనున్న సీసీ కం బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

అయినవిల్లి: సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతోందని ఆయన పాలనలో రాష్ట్ర ప్రజలకు అన్నీ మంచి శకునాలేనని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని నేదునూరులో ఎమ్మెల్యే చిట్టిబాబు ఆధ్వర్యంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడపలకు తిరిగి గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేవని అడిగి తెలుసుకున్నారు. గృహసారథులు, వలంటీర్లు, అధికారులు విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా? అని లబ్ధిదారులను అడిగారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతిపక్షాలకు జీర్ణించుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామంలో రహదారులు నిర్మించాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రుణాలివ్వాలని, డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇలా పలు అర్జీలను ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, చిలువూరి సాయిరాజు, పేరిచర్ల రఘురాజు, గుత్తుల నాగబాబు, గుమ్మడి దుర్గభవాని, వార లక్ష్మినరసింహారామ్, కుడుపూడి విద్యాసాగర్, మట్టపర్తి రామారావు, గుత్తుల శ్రీను, బొంతు రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

డంపింగ్ సమస్యను కలెక్టర్‌కు వివరిస్తా..



మాచవరంలో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో మధుసూదనరావు

అంబాజీపేట: గ్రామంలో సేకరించిన చెత్తను వేసే ప్రాంతాల్లో ఆయా కాలనీ వాసులు అడ్డుకోవడంతో నెలకొన్న సమస్యను జిల్లా కలెక్టర్‌కు వివరిస్తానని ఇన్‌చార్జి డీపీఓ డి.మధుసూదనరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాచవరం, హడ్కో కాలనీలో ఉన్న చెత్త వేసే డంపింగ్ ప్రాంతాలను ఇన్‌చార్జి డీపీఓ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మాచవరంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రానికి సంబంధించిన స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి, చెత్తకు నిప్పు పెట్టకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులతో చర్చిస్తానన్నారు. తడి, చెత్త పొడి చెత్తను వేసేందుకు డంపింగ్ యార్డును పూర్తి స్థాయిలోకి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. డీపీవో వెంట డీఎల్పీవో జి.మల్లికార్జునరావు, ఈఓపీఆర్డీ బి.మమత, సర్పంచ్ ఎస్.శాంతకుమారి, కార్యదర్శి జీవీవీకే కుమార్, ఏపీఓ ఏవీ కృష్ణ ఉన్నారు.

సుస్థిర పాలన జగన్‌తోనే సాధ్యం



సంధిపూడిలో అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పుల్లేటికుర్రులో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న పార్టీ నాయకులు



మోరిలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న సర్పంచ్ లక్ష్మీపద్మమంగతాయారు



బిళ్లకుర్రులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతిరావు

రావులపాలెం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అందించే సుస్థిర పాలన సీఎం జగన్‌తోనే సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముమ్మిడివరపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలను వివరించారు. అలాగే జగన్ పాలనపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజా మద్దతు పుస్తకంలో ఉన్న ఐదు ప్రశ్నలను అడిగి వాటికి సమాధానం రాబట్టారు. మద్దతు తెలిపిన వారి మొబైల్‌తో మిస్డ్ కాల్ ఇప్పించి, వారికి సీఎం జగన్ వాయిస్‌కాల్ వినిపించారు. అలాగే వారి ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌ను ఎమ్మెల్యే స్వయంగా అతికించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మీవెంకట నాగదేవి, సర్పంచులు వర్రే రేణుక, దొమ్మేటి అర్జున్‌రావు, సబ్బితి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, ఏఓ బి.మీనా, కార్యదర్శి నిమ్మకాయల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం అంతర్వేదిపాలెంలో పార్టీ అబ్జర్వర్ గాదిరాజు సుబ్బరాజుతో కలసి జగనన్నే మా భవిష్యత్తు నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి వెళ్లి వారు ప్రజల వద్దకు వెళ్లి నాడు టీడీపీ ప్రభుత్వ పాలన, నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో వ్యత్యాసాన్ని వివరించారు. ప్రతి కుటుంబం ఈ దిశగా పాలనలోని తేడాలను గమనించాలన్నారు. నాలుగేళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేసి, వారి ఆమోదంతో వారి ఇంటికి, ఫోన్‌కు స్టిక్కర్ అతికించారు. రాజోలు ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, సర్పంచ్ నల్లి లీలావతి, ఎంపీటీసీ మందపాటి రత్నం, నాయకులు కేఎస్ఎన్ రాజు, నల్లి సురేంద్ర, ఈద రవిరెడ్డి, మందపాటి సత్యనారాయణ, నల్లి త్రిమూర్తులు, ఆర్.వెంకట్, మోకా ఏసురాజు పాల్గొన్నారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: నవరత్నాల ద్వారా గత నాలుగేళ్లలో రాష్ట్రంలో పేద ప్రజలకు జగన్ ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు అందించడం చారిత్రాత్మకమని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉభయగోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అన్నారు. పుల్లేటికుర్రులో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులతో కలసి ఇంటింటికీ వెళ్లి జగన్ పాలనపై ప్రజాభిప్రాయాలు తెలుసుకున్నారు.

మామిడికుదురు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రతి గ్రామంలో రెట్టించిన ఉత్సాహంతో జరుగుతుంది. దీనిలో భాగంగా పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నారు. మామిడికుదురులో పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఎంపీటీసీలు నయినాల సీతామహలక్ష్మి, వర్ధినేని రాము ఇంటింటికి తిరిగారు. గెద్దాడలో సర్పంచ్ గుబ్బల గీతాభవానితో పాటు పార్టీ నేతలు సంక్షేమ పథకాలను వివరించారు. అప్పనపల్లిలో సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి, ఎంపీటీసీ బొంతు నీలిమ పార్టీ నేతలు ప్రభుత్వ పథకాలను వివరించారు.

సఖినేటిపల్లి: మండలంలోని మోరిలో మంగళవారం సర్పంచ్ పసలపూడి లక్ష్మీ పద్మ మంగతాయారు, సచివాలయ కన్వీనర్, గృహసారథి, వలంటీర్లతో కలిసి వెళ్లి నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి నాడు గత టీడీపీ ప్రభుత్వ పాలన, నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో వ్యత్యాసాన్ని ఆమె వివరించారు. కాగా నాలుగేళ్ళుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెల్లుబోయిన రాంబాబు, కన్వీనర్ చెల్లుబోయిన రెడ్డి, గృహసారథి పోతురాజు రాజా, నాయకుడు వలవల రాంబాబు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొత్తపేట: సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని బిళ్లకుర్రు సర్పంచ్, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు పిలుపునిచ్చారు. జగనన్నే మా భవిష్యత్‌లో భాగంగా లక్ష్మీపతిరావు మంగళవారం బిళ్లకుర్రు గ్రామ పరిధిలోని సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఇంటింటా పర్యటన సాగించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకర సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పది గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.

రాజోలు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని తాటిపాక సచివాలయం1,2 పరిధిలో మంగళవారం నిర్వహించారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటా వెళ్లి ప్రభుత్వం అందిస్తున సంక్షేమ పథకాలను వివరించారు. రాజోలులో సచివాలయం –3 పరిధిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మాజీ సర్పంచ్ మట్టా కృష్ణకుమారి పాల్గొన్నారు. బి.సావరంలో సర్పంచ్ కడియం రమాదేవి, పూర్ణచంద్రరావు, సొసైటీ అధ్యక్షుడు కంచి వెంకటరమణ, నాయకులు కుంపట్ల చిన్నారి తదితరులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఆలమూరు: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్‌కు అపూర్వ ఆదరణ లభిస్తుంది. సంధిపూడిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పోలాబత్తుల చిన్న సచివాలయ కన్వీనర్లు మోటుపల్లి వెంకన్న, తోరాటి గోవిందు ఇంటి యజమానుల అనుమతితో జగనన్న మా భవిష్యత్ స్టిక్కర్‌ను అంటించారు. అలాగే ఇతర గ్రామాల్లో వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.



గెద్దాడలో జగనన్నే మా భవిష్యత్తులో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



తాటిపాకలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న గృహసారథులు